**Format C-7**
**(for Political parties to publish in the Newspapers, Social Media Platforms & Website of the party)**

Information regarding individuals with pending criminal case, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other invididuals without criminal antecedents could not be selected as candidates.
(As per the Commisson's directions issued in pursuance of the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no.2192 in WP(C) no.536 of 2011)

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**
*Name of the Election : **BYE- ELECTIONS TO TELANGANA LEGISLATIVE COUNCIL FROM WARANGAL KHAMMAM-NALGONDA GRADUATES' CONSTITUENCY-2024**
**Name of State/~~UT~~** : **TELANGANA**
(1) Name of the Constituency: **WARANGAL-KHAMMAM-NALGONDA GRADUATES**
Name of the Candidate: **RAKESH ANUGULA**

| Sl.No. | | |
|---|---|---|
| 1. | Criminal antecedents | |
| a. | Nature of Offences | 1.Sec. 143, 147, 148, 452,535 R/w 149 of IPC<br>Allegation of forming un-lawful assembly with an intention to house trespass and assault to deter a public servant from discharging of his duty.<br>2.Sec. 188 of IPC<br>Allegation of disobedience to an order lawfully promulgated by a public servant<br>3.Sec. 143, 144, 147, 148, 323 R/w 149 IPC<br>Allegation of forming un-lawful assembly with an intention to causing hurt to deter a public servant from discharging of his duty.<br>4.Sec. 153,500,505 (2) & 506 of IPC<br>Allegation of defamation, making false statement, rumour etc circulated with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation.<br>5. Sec.341, 447, 143 R/w 149 of IPC<br>Allegation of forming un-lawful assembly and conducted Dharna in front of KMC and obstructed employee in entering into KMC, Warangal<br>6.Sec.188 IPC and Sec.51 (B) of Disaster Management Act.<br>Allegation of disobedience to an order lawful promulgated by a public servant and refuse to comply with any direction given by or on behalf of the Central Government. |
| b. | Case No. | 1.Crime No.512/2023<br>P.S.Subedari, Hanumakonda District<br>2.Crime No.258/2018<br>P.S. Hasanparthy, Hanumakonda District<br>3.Crime No.20/2021<br>P.S.Matampally, Suryapet District<br>4.Crime No.6/2022<br>One Town, Karimnagar Police Station<br>5.Crime No.1/2021<br>P.S.Matwada, Warangal District<br>6.Crime No.7/2022<br>One Town, Karimnagar Police Station |
| c. | Name of the Court | 1.C.C.No:889/2024<br>IIIrd Addl.JFCM, Hanumakonda<br>Accused No.1<br>2.CC.No:246/2019<br>Principal JFCM Hanumakonda<br>Accused No.2<br>3.Not Yet Numbered<br>Judl.First Class Magistrate, Huzurnagar<br>4.Not Yet Numbered<br>5. Not Yet Numbered<br>6. C.C.No:717/2022<br>IInd Addl.JFCM Karimnagar |
| d. | Whether charges have been framed or not (Yes/No) | 1. - Yes -<br>2. - Yes -<br>3 - No -<br>4. - No -<br>5. - Yes -<br>6. - Yes - |
| e. | Date of Conviction, if any | **29-12-2023**<br>CC.No:2647/2020<br>Junior Civil Court Warangal-I<br>U/S. 143,149,188,341,504,506<br>Allegation of defamation, making false statement, rumour etc circulated with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation |
| f. | Details of Punishment undergone, if any | **Rs. 1500/- Fine imposed and paid** |
| g. | Any other information required to be given | Not Applicable |
| 2. | The reasons for the selection of the candidate.Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | The competent body of the BRS party which is invested with the responsibility of selecting the candidate for the Bye-elections to Telangana Legislative Council from Warangal-Khammam -Nalgonda Graduates' constituency has gone into the merits and demerits of the candidature of Sri Rakesh Anugula and found his candidature as opt and suitable for the following reasons:<br>The above candidate is loyal to the party and unwavering in taking forward the program of the leadership. His experience in the public life is commendable and he represents all sections of the Telangana society. Apart from being that he is educated and held several positions in the society. The competent body has gone into the allegations on him and assessed the gravity of the cases and felt that these cases are bereft of any merit.<br>For the above reasons, the party came to the conclusion that Sri Rakesh Anugula is the proper and appropriate candidate in the Bye-elections to Telangana Legislative Council from Warangal-Khammam-Nalgonda Graduates' Constituency to represent the people and become responsible for the holistic development of the Telangana State. |
| 3. | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | The reasons which are explained in para number two above are equally applicable to this answer as far as the desirability of the selection of Sri Rakesh Anugula when compared with other aspirants without criminal antecedents. Besides that it is important to note here that the party has assessed vari ous other aspirants who does not have any criminal cases on them are found they are nowhere near to the factors For which the party Sri Rakesh Anugula selected. |

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of the Constituency.

**Sd/- Signature of Office bearer of the Political Party**
Name : **SOMA BHARAT KUMAR**
DESIGNATION : **GENL. SECRETARY**



## ఐఎఫ్ఎస్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ) : ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్)–2023 పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో 147 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్టు యూపీఎస్సీ ప్రకటించింది. వీరిలో రాష్ర్టానికి చెందిన పోతుపురెడ్డి భార్గవ్ ఆలిండియా 22వ ర్యాంకు, మన్నెం అజయ్‌కుమార్ 44వ ర్యాంకు, భార్గవ్‌కుమార్ 124వ ర్యాంకు సాధించారు. ఫలితాల వివరాలను యూపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దేశవ్యాప్తంగా మొత్తం 150 పోస్టుల భర్తీకి యూపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో జనరల్ క్యాటగిరీలో 62 పోస్టులు, ఈడబ్ల్యూఎస్‌లో 15, ఓబీసీలో 50, ఎస్సీ 22, ఎస్టీకి 11 పోస్టులు ఉన్నట్టు పేర్కొన్నారు.

## గ్రూప్ -1 పోస్టులకు సమాన వేతనాలుండాలి

**పీఆర్సీ కమిటీకి గ్రూప్-1 అధికారుల సంఘం వినతి**

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): గ్రూప్–1 ద్వారా నియమితులైన ఉద్యోగులందరికీ సమాన వేతనాలు ఉండేలా చూడాలని గ్రూప్–1 అధికారుల సంఘం పీఆర్సీ కమిటీని కోరింది. ప్రస్తుతం గ్రూప్–1 ఉద్యోగుల వేతనాల్లో మూడు రకాల వ్యత్యాసాలున్నాయని, దీనిని సవరించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని విజ్ఞప్తి చేసింది. బుధవారం ఆ సంఘం ప్రతినిధి బృందం పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్, సభ్యుడు రామయ్యలతో బీఆర్కే భవన్‌లో సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రతిపాదనలను కమిటీ ముందుంచారు. గ్రూప్–1 అధికారులతో తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఏర్పాటు, గ్రూప్–1 పోస్టులను స్టేట్ సివిల్ సర్వీస్‌గా పరిగణించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కోరారు. చాలా శాఖల్లో పదోన్నతులకు ఏండ్ల తరబడి సమయం పడుతున్నందున కాలానుగుణంగా పదోన్నతులు ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సమావేశంలో గ్రూప్–1 అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిండ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హన్మంతునాయక్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## గవర్నర్, ప్రభుత్వానికి ఆడిట్ నివేదికలు

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన రెండు ఆడిట్ నివేదికలను గవర్నర్‌తోపాటు ప్రభుత్వానికి బుధవారం అందజేసినట్టు అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) తెలంగాణ ప్రకటించింది. ఇందులో 2022 మార్చి 21తో ముగిసిన సంవత్సరానికి రెవెన్యూ సెక్టార్‌పై రూపొందించిన ఆడిట్ నివేదికతోపాటు 2023 మార్చి 31లో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులు, పద్దులు, బడ్జెట్ ప్రక్రియలపై ఆడిట్ వ్యాఖ్యలు, పరిశీలనల నివేదికను సమర్పించినట్టు ఏజీ ఆఫీస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టేలా నివేదికలు రూపొందించినట్టు పేర్కొన్నారు.

## ఎస్ఈలకు సీఈలుగా అదనపు బాధ్యతలు

హైదరాబాద్, మే8 (నమస్తే తెలంగాణ): ఉద్యోగ విరమణ పొందిన చీఫ్ ఇంజినీర్ల స్థానంలో ఇతర అధికారులకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సాగునీటిపారుదలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ సీఈగా విధులు నిర్వర్తిస్తున్న విష్ణు ప్రసాద్ ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో జగిత్యాల ఇరిగేషన్ సర్కిల్‌లో ఎస్ఈగా విధులు నిర్వర్తిస్తున్న అశోక్‌కుమార్‌కు వరంగల్ సీఈగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను అప్పగించారు. మంచిర్యాల సీఈ గడ్డం శ్రీనివాస్ విరమణ పొందగా, ఆయన స్థానంలో సంగారెడ్డి ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ మురళీధర్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. అదేవిధంగా పలువురు ఎస్ఈలు, ఈఈలు విరమణ పొందగా, వారి స్థానంలో ఇతర అధికారులకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఇరిగేషన్‌శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

## నాలుగు వేసవి ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ) : సికింద్రాబాద్–కుర్దారోడ్ మధ్య ఈ నెల 10 నుంచి 12 వరకు నాలుగు వేసవి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు బుధవరం తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్లు షెడ్యూల్ ప్రకారం నడుస్తాయన్నారు. అలాగే సికింద్రాబాద్–నరసాపూర్ స్టేషన్ల మధ్య రెండు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు ప్రకటించారు.

## పనిచేయని 'గౌరవెల్లి' సీసీ కెమెరాలు

**పునరుద్ధరించాలని రాష్ర్టానికి జీఆర్ఎంబీ లేఖ**

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): గౌరవెల్లి ప్రాజెక్టు సైట్ పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా వెంటనే పునరుద్ధరించాలని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) సూచించింది. తక్షణమే సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టాలని, లేదంటే ఆదేశాలను ఉల్లంఘించినట్టు ఎన్జీటీ పరిగణిస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు బుధవారం ప్రత్యేకంగా తెలంగాణ సర్కారుకు లేఖ రాసింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ సైట్ మొత్తాన్ని పర్యవేక్షించేందుకు ఏడు సీసీ కెమెరాలను అమర్చారు. వాటి డాటాను నిరంతరం జీఆర్ఎంబీకి అందిస్తూ వస్తున్నారు. జీఆర్ఎంబీ అధికారులు సైతం సైట్‌ను పలుమార్లు సందర్శించారు. ఇన్‌స్టాల్ చేసిన కెమెరాల్లో లోపాలున్నాయని, వాటిని సరిదిద్దాలని ప్రాజెక్టు అధికారులకు సూచించారు. కొన్ని నెలలుగా చాలా కెమెరాల నుంచి డాటా రావడం ఆగిపోయిందని, సీసీ కెమెరాల్లోని జీఎస్ఎం నెట్‌వర్క్ సిమ్‌కార్డుల గడువు ముగిసిందని తెలిపింది.

## కొండా సురేఖ ఆరోపణలు అవాస్తవం

- **చెప్పుడు మాటలు విని అలా అని ఉంటారు**
- **ఆలయం వద్ద గీసుగొండ ఎంపీపీ సౌజన్య ప్రమాణం**

గీసుగొండ, మే 8: మంత్రి కొండా సురేఖ తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని వరంగల్ జిల్లా గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య పేర్కొన్నారు. బుధవారం కోటగండి సాయిబాబా, మైసమ్మ తల్లి ఆలయం వద్ద ఆమె తడి బట్టలతో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొరం దందాతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించేలా తాను ఏ రోజూ వ్యవహరించలేదని వివరించారు. కొందరు నాయకులు తన గురించి మంత్రి కొండా సురేఖకు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. సదరు నాయకులకు దమ్ముంటే ప్రమాణం చేసి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# మహిళలకు రూ.2500 ఇస్తున్నం

- **10 మందిలో ఆరుగురికి పథకం అందుతున్నది**
- **మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా**
- **యథా రాహుల్‌గాంధీ.. తథా హస్తం నాయకులు**



బంజారాహిల్స్‌లో నారీ సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా

బంజారాహిల్స్, మే 8: అబద్ధాలే అస్ర్తాలుగా తెలంగాణ ప్రజలను మోసగించేందుకు మరోసారి కాంగ్రెస్ నేతలు విఫల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలోని గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి నేతల దాకా రకరకాలైన అబద్ధాలు చెప్తూ ప్రజల్లో చులకన అవుతున్నారు. మూడురోజుల క్రితం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఓ ఎన్నికల సభలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు నెలకు రూ.2500 అందిస్తున్నామని. నిస్సిగ్గుగా అబద్ధం చెప్పిన సంగతి తెలిసిందే. ఇదే కోవలో మంగళవారం కొన్ని టీవీ చానెళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలలో మాట్లాడుతూ.. 'రూ.500కే అందరికీ గ్యాస్ ఇచ్చేశాం.. నాలుగున్నర లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేశాం.. 200 యూనిట్లు వాడిన వారందరికీ ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం.. నిరుద్యోగులకు కొత్తగా 30 వేల ఉద్యోగాలు ఇచ్చేశాం' అంటూ అలవోకగా అవాస్తవాలు చెప్పేశారు. తాజాగా బంజారాహిల్స్ రోడ్ నంబర్ 11లో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ప్రచారంలో భాగంగా నారీ సమ్మేళన్ పేరుతో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు అల్కా లాంబా సైతం ఇదే కోవలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 18 ఏండ్లు నిండిన మహిళలకు రూ.2500 చెల్లిస్తున్నామని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఏడాదికి రూ.1 లక్ష ఇస్తామని చెప్పడంతో అక్కడున్న మహిళలు తెల్లబోయారు. తమకు ఇప్పటివరకూ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తప్ప చిల్లిగవ్వ అందలేదని వారంతా గొణుక్కోవడం వినిపించింది. ఇదే విషయంపై మీడియా ప్రతినిధులు అల్కా లాంబా ప్రశ్నించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రూ.2500 అందజేసే పథకం ప్రారంభమే కాలేదు.. అని చెప్పినా వినిపించుకోకుండా ఇప్పటికే తాను కొంతమంది మహిళలతో మాట్లాడానని, పదిమందిలో ఆరుగురికి నెలకు రూ.2500 వస్తున్నాయంటూ బుకాయించడంతో ఆమె వెంట ఉన్న నేతలు కూడా ఔరా అంటూ నోరు వెళ్లబెట్టారు. ఏ మాత్రం సంకోచం లేకుండా నోటికి వచ్చిన అబద్ధాలు ఆడుతున్న కాంగ్రెస్ నేతల తీరును చూసి జనం ఈసడించుకుంటున్నారు.


గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టు

## జూరాలకు 1.9 టీఎంసీల నీరు

- **నారాయణపూర్ డ్యాం నుంచి విడుదల**
- **నేడు పీజేపీకి చేరనున్న జలాలు**
- **ఫలించిన ఎమ్మెల్యే బండ్ల జలదీక్ష**

హైదరాబాద్, మే8 (నమస్తే తెలంగాణ)/ గద్వాల: జోగుళాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు 1.9 టీఎంసీలు విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. గద్వాల నియోజకవర్గానికి తాగునీరు కావాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఏప్రిల్ 15న జిల్లా కేంద్రంలో జలదీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు మద్దతు తెలిపి దీక్షను విరమింపజేశారు. దీక్షకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో జూరాలకు నీటిని విడుదల చేసి తాగునీటి సమస్య తీర్చాలని సీఎస్ శాంతికుమారి, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా పలుమార్లు కర్ణాటక అధికారులతో చర్చలు జరిపారు. నీటిని విడుదల చేయకపోతే ప్రజలు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అక్కడి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు కర్ణాటక ప్రభుత్వం నీటి విడుదలకు అంగీకరించడంతో ఎమ్మెల్యే చేపట్టిన జలదీక్ష ఫలించింది. నారాయణపూర్ డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు 1.9 టీఎంసీలను బుధవారం రాత్రి అధికారులు విడుదల చేసినట్టు పీజేపీ అధికారులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు జూరాల డ్యాంకు నీళ్లు చేరే అవకాశం ఉన్నది. నీటి రాకతో పీజేపీ ప్రాజెక్టు నీటి లభ్యతపై ఆధారపడిన మిషన్ భగరథకు నీరు అందనున్నది. కాగా నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి జూరాల దాదాపుగా 165 కిలోమీటర్లకుపైగా దూరంలో ఉన్నది. నదీ మార్గం ఇప్పటికే ఎండిపోయి ఉండటంతో కర్ణాటక నుంచి విడుదల చేసిన జలాల్లో జూరాలకు చేరేవరకూ దాదాపు 30 శాతం కంటే ఎక్కువగా ఆవిరయ్యే అవకాశం ఉంటుందని ఇక్కడి అధికారులు అంచనా వేస్తునారు.


దలైలామకు పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

## దలైలామాకు పీవీ మెమోరియల్ అవార్డు

**దలైలామకు పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డు**

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): ప్రపంచ శాంతిదూత దలైలామాకు ప్రతిష్ఠాత్మక 'పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డు'ను అందజేశారు. ధర్మశాలలోని దలైలామా నివాసంలో బుధవారం ఉదయం ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆలిండియా యాంటీ టెర్రరిస్ట్ ఫ్రంట్ చైర్మన్ మణీందర్‌జీత్‌సింగ్ బిట్టా, పీవీ మనమడు పీవీఆర్ కశ్యప్, సీఎస్బీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత మల్లవరపు, పీవీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఎం అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్మారక అవార్డును అందుకుంటున్న సందర్భంగా దలైలామా తన హర్షాన్ని వ్యక్తం చేశారని, శాంతి ద్వారానే ప్రపంచం మనుగడ సాగించగలదని ఉద్ఘాటించారని నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డును గతంలో సబర్మతి ఆశ్రమానికి, రతన్ టాటాకు ఇవ్వగా, మూడోసారి దలైలామాకు ఇచ్చామని పీవీఆర్ కశ్యప్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపారు.

## కేంద్రంలో వచ్చేది హంగ్ ప్రభుత్వమే!

**సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ**

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో హంగ్ ప్రభుత్వం ఏర్పడుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ జోస్యం చెప్పారు. ఏపీలోని విజయవాడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో మాత్రం బీజేపీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఎన్నికల తర్వాత అటు వైసీపీని, ఇటు టీడీపీని చీల్చి బీజేపీ అధికారం చేపడుతుందని తెలిపారు. బీజేపీ గెలిస్తే ద్వారపాలకులుగా జగన్, చంద్రబాబు ఉంటారని ఎద్దేవా చేశారు. విజయవాడలో ప్రధాని మోదీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు తాను లేఖ రాసినట్టు తెలిపారు.

## అభద్రతాభావంలో రేవంత్‌రెడ్డి

- **కోతలు తప్ప చేతల్లేని సీఎం**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభద్రతాభావం, అసహనం పెరిగిపోయాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి విమర్శించారు. బూతులు మాట్లాడటం, కోతలు కోయడం తప్ప చేతలు మాత్రం లేవని సీఎంపై ధ్వజమెత్తారు. ఇద్దరు, ముగ్గురు జర్నలిస్టులను జైల్లో వేస్తే బుద్ధి వస్తుందన్న రేవంత్‌రెడ్డి ప్రకటనలు ఆయన అహంకారానికి నిదర్శనమని నిప్పులు చెరిగారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి ట్యాక్స్ వసూలు చేయడం తప్ప వేరే విషయం తెలియదని ఎద్దేవా చేశారు. రీసెర్చ్ టీమ్‌లను పెట్టుకుని, ఏ తిట్లు తిట్టాలి, ఏ వీడియో ఫేక్ చేయాలనే దానిపైనే ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ చెప్పేదొకటి, చేసేదొకటని విమర్శించారు. కేంద్రం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, రిజర్వేషన్లపై అడ్డగోలు ప్రచారం చేయబోయి విఫలమయ్యారని దుయ్యబట్టారు.

## రేవంత్ వ్యాఖ్యలను లైట్ తీసుకుంటున్న!

- **కోమటిరెడ్డికి సీఎం అయ్యే అర్హత ఉందన్న వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి ఉత్తమ్**
- **మీడియాతో చిట్‌చాట్**

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): తనతోపాటు సీఎం అయ్యే అర్హత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికే ఉన్నదన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను లైట్ తీసుకుంటున్నట్టు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. భువనగిరి ఎన్నికల ప్రచారంలో ఇటీవల రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఉత్తమ్ తొలిసారి స్పందించారు. గాంధీభవన్‌లో బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఉత్తమ్ వద్ద ప్రస్తావించగా, వాటిని తాను సీరియస్‌గా తీసుకోవడం లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ 14 సీట్లు గెలుచుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతుతో ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. వర్షానికి ధాన్యం కొట్టుకుపోయి రైతు నష్టపోతే, వారిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యానికి మిల్లర్లు ఎక్కడైనా తరుగు తీస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ హెచ్చరించారు. రాష్ట్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా కర్ణాటక ప్రభుత్వం 2.25 టీఎంసిల నీళ్లు ఇచ్చేందుకు అంగీకరించినట్టు వెల్లడించారు. మేడిగడ్డ బరాజ్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఏజెన్సీ (ఎన్డీఎస్ఏ) మధ్యంతర నివేదిక ఇచ్చిందని, వారం పది రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వబోతున్నదని తెలిపారు.

## 40% ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ: టీఆర్టీఎఫ్

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): వేతన సవరణలో భాగంగా 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) కోరింది. సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్ల మధ్య ఉన్న వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేసింది. పీఆర్సీ కమిటీ ఆహ్వానం మేరకు టీఆర్టీఎఫ్ ప్రతినిధి బృందం బుధవారం బీఆర్కేభవన్‌లో పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్‌తో సమావేశమైంది. సీపీఎస్‌ను రద్దుచేయాలని, అన్ని గ్రేడ్లకు వార్షిక వేతన పెంపు రేటును 3 శాతానికి తగ్గకుండా చూడాలని, రిటైర్మెంట్ గ్రాట్యుటీ 28 లక్షలుగా ఉండాలని కోరింది.

**ఏఎస్‌వోలకు సూపరింటెండెంట్ పేస్కేల్ కల్పించండి: సచివాలయ ఉద్యోగులు**

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల (ఏఎస్‌వో)కు సూపరింటెండెంట్ స్థాయి పేస్కేల్‌ను వర్తింపజేయాలని సచివాలయ ఉద్యోగులు పీఆర్సీ కమిటీని కోరారు. బుధవారం పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్‌ను కలిసి పలు ప్రతిపాదనలు సమర్పించారు. సూపరింటెండెంట్లతో సమానంగా పనిచేస్తున్నా తమకు తక్కువ వేతనాలున్నాయని, సమాన పనికి సమాన వేతనాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తిచేశారు.